ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# యాదగిరిగుట్ట ఆలయానికి 'పౌర్ణమి' శోభ

**భక్తులతో కిటకిటలాడిన వ్రత, కార్తీక దీపారాధన మండపాలు**

**బుధవారం ఒక్కరోజే వ్రతాలు జరిపించుకున్న 1956 మంది దంపతులు**

**శాస్త్రోక్తంగా 'అన్నకూటోత్సవం', 'కార్తీక దీపోత్సవం', 'ఆకాశ దీపారాధన'**

**బుధవారం ఆలయానికి వచ్చిన ఆదాయం రూ.50.02 లక్షలు**



**ప్రజా దీవెన యాదగిరిగుట్ట :** కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హరిహరులకు నిలయమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి బుధవారం 'కార్తీక పౌర్ణమి' శోభ సంతరించుకుంది. కార్తీక పౌర్ణమి కావడంతో.. కార్తీక పూజలు నిర్వహించుకోవడానికి హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు యాదగిరిగుట్టకు తండోపతండాలుగా తరలి వచ్చారు. దీంతో యాదగిరిగుట్ట, పాతగుట్ట ఆలయాలకు కార్తీక పౌర్ణమి కళ ఏర్పడింద. శివాలయం, వ్రత మండపాలు, కార్తీక దీపారాధన మండపాలు కార్తీక భక్తులతో జనసందోహంగా మారాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి వేకువజామున నుంచే భక్తులతో పాటు స్థానికులు కూడా పెద్ద ఎత్తున రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచి రాత్రి వరకు యాదగిరి కొండ భక్తజనులతో జనసంద్రం అయింది. దర్శన క్యూలైన్లు, లడ్డూప్రసాద క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటలకొద్దీ క్యూలైన్లలో నిరీక్షించాల్సి వచ్చింది. స్వామివారి ధర్మదర్శనానికి 3 గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు.

**కిక్కిరిసిన వ్రత, కార్తీక దీపారాధన మండపాలు**

కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణస్వామి వ్రతాలు, కార్తీక దీపాలు వెలిగించడానికి భక్తులు యాదగిరిగుట్టకు తండోపతండాలుగా రావడంతో యాదగిరిగుట్ట సహా పాతగుట్టలో వ్రత, కార్తీక దీపారాధన మండపాలు కిక్కిరిశాయి. వ్రత టికెట్ల క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. క్యూలైన్లలో అడుగు తీసి అడుగు వేయలేనంతగా రద్దీ ఉండటంతో వ్రత టికెట్ల కోసం భక్తులు గంటల కొద్దీ క్యూలైన్లలో నిరీక్షించారు. ఉదయం నుంచి రాత్రి వరకు వ్రత మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. యాదగిరిగుట్టలో ఉదయం 5 నుంచి రాత్రి 7 వరకు, పాతగుట్టలో ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు సత్యనారాయణస్వామి వ్రతాల సందడి కొనసాగింది. పౌర్ణమి రోజున ఎనిమిది బ్యాచుల్లో వ్రతాలు నిర్వహించాల్సి ఉండగా.. రద్దీ కారణంగా అదనంగా రెండు బ్యాచులతో కలిపి మొత్తం పది బ్యాచుల్లో వ్రతాలు నిర్వహించారు. బుధవారం ఒక్కరోజే 1956 మంది దంపతులు వ్రత పూజలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కేవలం వ్రతాల నిర్వహణ ద్వారానే ఆలయానికి రూ. 19.56 లక్షల ఆదాయం వచ్చింది. కాగా గతేడాది కార్తీక పౌర్ణమితో పోల్చితే ఈసారి వ్రతాల సంఖ్య తగ్గింది. గత ఏడాది కార్తీక పౌర్ణమి రోజున 2090 మంది దంపతులు వ్రత పూజలు నిర్వహించగా.

. ఈ పౌర్ణమిన 1956 మంది దంపతులు వ్రత పూజలు నిర్వహించుకున్నారు. మరోవైపు వ్రత మండపాలను ఆలయ ఇంఛార్జ్ ఈవో రవినాయక్ పరిశీలించారు. వ్రత మండపాల హాళ్లలో తిరుగుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇక అన్ని రకాల పూజల ద్వారా బుధవారం ఆలయానికి రూ. 50,02,889 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

## శివాలయాల్లో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు



**ప్రజా దీవెన తుంగతుర్తి :** కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా తుంగతుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న శివాలయాల్లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాల్లో మారేడు దళాలు ఆవు పాలు పంచామృతాలతో కలిపి నమక చమక సహిత రుద్రాభిషేకాలు నిర్వహించారు. అంతేకాకుండా భక్తులు వారి వారి ఇళ్లల్లో సైతం తులసి పూజ నిర్వహించారు. ఉ సిరిక దీపాలతో పాటు కార్తీక పౌర్ణమి నాడు వెలిగించే 365 వత్తులతో కూడిన దీపాలను ఆవు నెయ్యితో వెలిగించారు. ఏ శివాలయంలో చూసిన భక్తులతో కిటకిటలాడాయి .ఉదయం 5 గంటల వరకు స్నానాలు చేసిన భక్తులు దేవాలయాల ముందు బారులు తీరారు. కార్తీక పౌర్ణమి నాడు శివారాధన చేస్తే మోక్షం వస్తుందని ప్రజల నమ్మకం. తుంగతుర్తి మండల కేంద్రంలోని శివాలయాల్లో ఉదయం 6 గంటల నుండి పూజలు ప్రారంభమయ్యాయి. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**ప్రజా దీవెన శాలిగౌరారం :** కార్తీక పౌర్ణమి ని పురస్కరించుకొని శాలిగౌరారం మండలం కార్తీక పున్నమి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. స్థానిక శివాలయాలకు వెళ్లి భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి వేళలో ఇండ్ల ముందు ముగ్గులు వేసి కార్తీక దీపాలను వెలిగించారు.

## కోదాడ లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**ప్రజా దీవెన, కోదాడ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, రామాలయం, రఘునాథ స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంతో పాటు పట్టణంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాక దృష్ట్యా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులకు అన్నదానం



**ప్రజా దీవన, కోదాడ:** కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారణ స్వాములందరికీ పెద్ద ఎత్తున సద్ది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం స్వాములకు పెద్ద ఎత్తున సుమారు 500 మంది మాల ధారణ స్వాములకు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు ఈ కార్యక్రమంలో కుమారులు కుర్రి నాగరాజు నికిత, కుర్రి శ్రీను కావ్య భార్య కుర్రి వెంకమ్మ గంధం పాండు భలేంద్ర గంధం రాజకమల్ నవ్య భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజా దీవెన, కోదాడ :** కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు జన్మదినం సందర్భంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి బుధవారం చందర్ రావు నివాస గృహానికి వెళ్లి పూలమాల సాలవులతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న విరేపల్లి చందర్రావు అందరికీ సుపరిచితుడని మంచి ఆప్తుడని సాదాసీత వ్యక్తిత్వంతో అన్ని వర్గాల ప్రజల వ్యక్తుల మన్నలను పొందారని గుర్తు చేశారు మొట్టమొదట సర్పంచిగా తన రాజకీయ జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా వెదిగి కోదాడ ఎమ్మెల్యేగా 4 పర్యాయములు గెలుపొంది నియోజకవర్గాన్ని మంచి అభివృద్ధి చేశాడని కొనియాడారు కోదాడ ప్రాంతంలో గుర్తున్న రాజకీయ వ్యక్తులలో ఆయన ఒకరిని కొనియాడారు ఈ కార్యక్రమంలో మందలపు శేషు, మల్లెల బ్రహ్మయ్య, సర్వయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### మాజీ ఎమ్మెల్యే చందర్రావును ఘనంగా సత్కరించిన నాయకులు



కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం చందర్ రావు నివాసంలో అనంతగిరి లోని రామాలయంలో వేనేపల్లి అభిమానుల దంపతులను పూలమాల సాలువులతో ఘనంగా సత్కరించారు రామాలయంలో స్వామివారికి వేనేపల్లి దంపతులు ప్రత్యేక పూజా క నిర్వహించారు. అనంతరం అన్ని పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖుల మధ్య కేక్ కట్ చేసినారు. ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, కందుల కోటేశ్వరరావు, కీసర సంతోష్ రెడ్డి, వేనేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.....

## ప్యూరీ ఫైడ్ వాటర్ ప్లాట్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



**శాలిగౌరారం నవంబర్ 5 :** గ్రామాభివృద్దే ద్యేయంగా చైత్ర ఫౌండేషన్ పనిచేస్తుందని చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలో ఒక లక్ష 50 వేల రూపాయల వ్యయం తో చైత్ర ఫౌండేషన్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ప్యూరీ ఫైడ్ వాటర్ ప్లాంట్ ను గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజేందర్ తో కలిసి చైత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ ప్రారంభించారు. ఇటుకుల పహాడ్ గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించేందుకు ఈ వాటర్ ప్లాంట్ ను గ్రామపంచాయతీకి అప్పగించినట్లు రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.గతంలో డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను, గ్రామం లోని పాఠశాలలకు గేమ్స్ మెటీరియల్ తో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉన్న ఊరు కన్న తల్లీ గా భావించి తాను ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా ముమ్ముందు ఎన్నో ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అల్లి సైదులు,వివిధ పార్టీల నాయకులు అక్కినపల్లి శ్రీనివాస్, శ్రీరాములు, కాంచాని నాగరాజు, శేషరాజు పల్లి రామచంద్రు, చివుట సైదులు, రేపాని రాజు, దండంపెల్లి శ్రీనివాస్, శీలం యాదగిరి, నారగోని వీరయ్య, ఇంద్రకంటి శ్రీనివాస్,శీలం వీరయ్య,సూర దుర్గయ్య, అంబటి రమేష్,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టండి :కోటగిరి




**ప్రజా దీవెన ,కోదాడ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు బుధవారం సిఐటియు కార్యాలయంలో సీఐటీయూ కోదాడ పట్టణ 4 వ మహాసభ చిత్తలూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని దెబ్బతీసేందుకు పార్లమెంట్లో ఈ చట్టాన్ని అమలు చేశారని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని వారన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు దారా దత్తం చేస్తూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయక పొగ దొడ్డిదారిన కార్మికులకు నష్టం చేస్తుందని కనీస వేతన చట్టాన్ని అమలు కోసం రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికులు ఉ ద్యమాలకు సన్నద్ధం కావాలని వారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు చేసిందని,పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని వారన్నారు. యొక్క మహాసభలో సిఐటియు కోదాడ పట్టణ కన్వీనర్ ఎం ముత్యాలు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తలూరు నాగేశ్వరరావు, కోటగిరి భాస్కర్, మరియు నారదాసు శ్రీనివాస్, షేక్ జానీ, ఇటికాల శేషయ్య, రాముడు,, రామారావు వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు వీరయ్య పంది కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్య భాధితునికి ఎల్ఓసీ అందజేత



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం లోని ఆకారం గ్రామానికి చెందిన గద్దపాటి రోహిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో వారు బాధితురాలికి రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేశారు. బుధవారం ఆకారం గ్రామంలో బాధితురాలు తండ్రి గద్దపాటి అరవింద్ కు 2 లక్షల రూపాయల ఎల్ వో సి ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వలిశెట్టి ఇందిరా సైదులు,ఆకారం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇంద్రకంటి యాదయ్య,గోదాసు మల్లయ్య,గద్దల పిచ్చయ్య, అయిత గోని లక్ష్మయ్య,గద్దల ముత్తయ్య,అయితగోని పిచ్చయ్య,పాడిచేటి ఎల్లయ్య,బండారి వెంకన్న,జింక సైదులు,అయిత గోని సతీష్,పెద్ది శ్రీను,తోటకూరి సతీష్,నాగరాజు,అయిత గోని శ్రవణ్ పాల్గొన్నారు.

